RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక :114 ఆదివారం 01-09-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## షేక్ హసీనా వల్ల భారత్‌కు ముప్పు.. ఆమెను బంగ్లాకు అప్పగించాలి : తౌహీద్ హుస్సేన్

విజయవాడ,ఆగస్ట్31: షేక్ హసీనాకు ఆశ్రయం వల్ల భారత్‌కు ముప్పు ఉందని బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహీద్ హుస్సేన్ కీలక వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాకు ఆశ్రయంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. షేక్ హసీనా ప్రస్తుతం ఢిల్లీలో ఉందని.. బంగ్లా హోంశాఖ, న్యాయ శాఖ నుంచి ఏదైనా అభ్యర్థన వస్తే హసీనాను తిరిగి బంగ్లాదేశ్‌కు పంపాలని తాము భారత ప్రభుత్వాన్ని కోరాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ జనరల్ సెక్రటరీ మిర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంగీర్ మాట్లాడుతూ.. హసీనా భారత్‌లోనే ఉంటే రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు చెడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బంగ్లాదేశ్ నుంచి భారత్ భద్రతకు ముప్పు కలిగించే వాటిని అనుమతించబోమని ఆలంగీర్ స్పష్టం చేశారు. మైనారిటీల భద్రత బంగ్లాదేశ్ అంతర్గత విషయమని.. హిందువులపై దాడులు జరుగుతున్నాయనే వార్తలు తప్పని తెలిపారు.

**విలేఖరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194






అమరావతి,ఆగస్ట్31:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షం కురుస్తోంది. వర్ష ప్రభావంతో జనం ఇళ్లలోనే ఉండిపోయారు. కొన్ని చోట్ల బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. వర్షాలపై మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్ష ప్రభావం మరో రెండు, మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. వర్ష ప్రభావంతో ఆంధప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. వర్షాలతో ఓర్వకల్లు పర్యటనను రద్దు చేసుకొని మరి సమీక్షిస్తున్నారు. ఆంధప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షం కురుస్తోంది. వర్ష ప్రభావంతో జనం ఇళ్లలోనే ఉండిపోయారు. కొన్ని చోట్ల బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. వర్షాలపై మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మరో మూడు రోజులు వర్షం ప్రభావం ఉండనుంది. అప్రమత్తంగా ఉండాలని యంత్రాంగాన్ని ఆదేశించా. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తతో ఉంటే ప్రజల ఇబ్బందులను తగ్గించొచ్చు. ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంతో

**స్తంభించిన జనజీవనం**
**సిఎం ఓర్వకల్లు పర్యటన రద్దు**
**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**
**సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశం**



చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోంది. పరిస్థితికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి అని' అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.'వర్షాలు, వరదల వల్ల తాగునీరు, ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. అల్లూరి జిల్లాలో కలుషిత ఆహారం ఘటన జరిగింది. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలి. కలుషిత ఆహారం ఘటనకు గల కారణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. సీజనల్ వ్యాధుల తీవ్రత దృష్ట్యా మరింత సమర్థవంతంగా పనిచేయాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించా. ఏజెన్సీలో జ్వరాల బారిన పడిన గిరిజనులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలి. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దు. వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా వివిధ శాఖల అధికారులు నిత్యం సంప్రదింపులు జరుపుకుని సమన్వయంతో పనిచేయాలి. క్రైసిస్ మేనేజ్మెంట్ విషయంలో డ్రోన్లు వంటి టెక్నాలజీ వాడండి. డిజాస్టర్ మేనెజ్‌మెంట్ శాఖ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వర్షాలపై సమాచారం ఇవ్వాలి. భారీ వర్షాలు, వరదలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు అలెర్ట్ మెసేజ్ పంపించాలి. విపత్తు వచ్చిన సమయంలో ప్రభుత్వం తమకు ఆదుకుంటుందనే నమ్మకం వారికి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను నిరంతరం మానిటర్ చేయాలి.సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన నిధులు విడుదల కోసం ఆదేశాలు ఇచ్చా. ప్రాజెక్టుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాం. అధికారులు బాధ్యతగా ఉండాలి అని' సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. 'పెన్షన్ల పంపిణీ విషయంలో సచివాలయ ఉద్యోగులకు వెసులుబాటు ఇచ్చాం. రేపు సెలవు కాబట్టి ముందు రోజే పెన్షన్లు ఇవ్వాలని చూశాం. భారీ వర్షాల వల్ల పెన్షన్ల పంపిణీ సమయం పెంచాం. వచ్చే రెండు మూడు రోజుల్లో సచివాలయ ఉద్యోగులు పెన్షన్ల పంపిణీని పూర్తి చెయ్యవచ్చు. వర్షాలు లేని ప్రాంతాల్లో యధావిధిగా పెన్షన్ల పంపిణీ కొనసాగుతుంది. విజయవాడలో కొండచరియలు విరిగి ఇంటిపై పడిన ఘటన బాధ కలిగించింది. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది అని' సీఎం చంద్రబాబు ప్రకటన చేశారు.

## పట్టాలకెక్కిన మరో మూడు కొత్త వందే భారత్ రైళ్లు

**వర్చువల్‌గా పచ్చ జెండా ఊపిన ప్రధాని మోడీ**
**సామాన్యులకు రైల్వేలను చేరువ చేస్తున్నామని వెల్లడి**




న్యూఢిల్లీ,ఆగస్ట్31: ఏళ్లుగా నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపడంలో భారతీయ రైల్వే ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని, అప్పటి వరకు ఆగేది లేదని పేర్కొన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా.. రైల్వే కొత్త ఆశలు చిగురింపజేస్తోందని పేర్కొన్నారు. లఖ్‌నవూ-మేరఠ్, మదురై- బెంగళూరు, చెన్నై- నాగర్‌కోయిల్ మధ్య వందేభారత్ రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధి చెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపుల వల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్ రైలు వల్ల మేరఠ్- లఖ్‌నవూ మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట మేర ఆదా అవుతుందన్నారు.

## జగన్ బాటలోనే చంద్రబాబు వెళ్తున్నారు.. వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

కూటమి ప్రభుత్వం వైద్య, విద్య సంస్థలకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్ని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తప్పుబట్టారు. వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం వైఎస్ జగన్ ఆనాడు పెద్ద తప్పు చేశారని తెలిపారు. ఇప్పుడు అదే బాటలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) వేదికగా ఘాటుగా స్పందించారు.ఏపీలో మెడికల్ కాలేజీలకు, కాలేజీ ఆస్పత్రులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేరు తొలగించడాన్ని ప్రతీకార చర్యగా భావిస్తున్నామని షర్మిల అన్నారు. ఔఖీ అయినా, జూఖీ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనని, పాలనలో తమదైన ముద్ర వేసిన వాళ్లే అని చెప్పారు. వాళ్లిద్దరినీ రాజకీయాలకు అతీతంగానే చూడాలి తప్పితే.. నీచ రాజకీయాలు ఆపాదించడం సమంజసం కాదని హితవు పలికారు.వైఎస్ఆర్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంట్, పెన్షన్లు, ఇలా ప్రతి పథకం దేశానికే ఆదర్శమని షర్మిల కొనియాడారు. వైఎస్ఆర్ ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని.. తెలుగు వారి ఆస్తి అని తెలిపారు. తెలుగు వారి గుండెల్లో ఆయన స్థానం ఈనాటికీ పదిలంగానే ఉందని అన్నారు. జఅఖ మీద ఉన్న కోపాన్ని జూఖీ మీద రుద్దడం సరికాదని అన్నారు. జఅఖలో జూఖీ లేదు అని. అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయి రెడ్డి పార్టీనే అవుతుందని ఎద్దేవా చేశారు.



## భారీ వర్షాలతో విజయవాడ అతలాకుతలం

**విరగిపడ్డ కొండచరియలు..ఒకరు మృతి**
**అధికారులను ప్రమత్తం చేసిన ప్రభుత్వం**



విజయవాడ,ఆగస్ట్31:భారీ వర్షాలతో విజయవాడ ఒక్కసారిగా వణికిపోయింది. కుంభవృష్టితో ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోయాయి. కొండచరియలు సమీపంలోని ఇళ్లపై విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొండచరియల ధాటికి ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఇంకా శిథిలాల కింద ఎవరైనా ఉన్నారేమో అన్న అనుమానంతో యుద్ధ ప్రాతిపదికన శిథిలాలను అధికారులు తొలగిస్తున్నారు. మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ వద్ద ఈ కొండ చరియలు విరిగిపడిన ఘటన జరిగింది. మరికొన్ని ప్రాంతాల్లో కూడా కొండ చరియలు విరిగిపడినట్టు చెబుతున్నారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. ఇప్పటికే ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సందర్శించారు. అక్కడ కొండచరియలు విరిగిపడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ ళ్లు పూర్తిగా ధ్వంసమైంది. మరో మూడు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలు అయ్యాయి. కొండచరియలు విరిగిపడ్డ ప్రాంతానికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయాక చర్యలు చేపట్టాయి. ధ్వంసమైన ఇళ్ల శిథిలాలను తొలగిస్తున్నారు అధికారులు. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్టు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్న వేళ వాటిని జాగ్రత్తగా పనులు చేస్తున్నారు. విజయవాడలో రాత్రి నుంచి పడుతున్న వర్షంపై అధికారులను మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అప్రమత్తం చేశారు . నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్రతో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. రాత్రి నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు,రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీలలో నీరు పారుదలకు ఆటంకాలు లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. విజయవాడ సహా రాష్ట్రంలో వివిద జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమిక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న వేళ విద్యుత్ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి సమిక్ష నిర్వహించారు. అధికారులను అప్రమత్తం చేశారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**నీళ్లు నిలిచిపోయిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు**
**మ్యాన్ హోల్స్, విద్యుత్ స్తంభాల విషయంలో అప్రమత్తం చేయాలి**
**కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మంత్రి కొల్లు రవీంద్ర టెలీకాన్ఫరెన్స్**

విజయవాడ,ఆగస్ట్31: ఏపీ వ్యాప్తంగా కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పాటు.. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వర్షాలపై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మంత్రి కొల్లు రవీంద్ర శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీగా కురుస్తున్న వర్షాలపై ప్రజల్ని అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని తెలిపారు. విజయవాడలో పలు ప్రాంతాలు నీట మునగడంపై మంత్రి ఆరా తీశారు.నీళు నిలిచిపోయిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువల్లో నీరు పారేలా అడ్డంకులు తొలగించాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



మ్యాన్ హోల్స్, విద్యుత్ స్తంభాల విషయంలో అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు వర్ష ప్రభావం తగ్గే వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులంతా అందుబాటులోనే ఉన్నారని... వారితో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని అధికారులకు మంత్రి కొల్లురవీంద్ర సూచనలు చేశారు.మరోవైపు.. ఎన్టీఆర్ జిల్లాలో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బుడమేరు వరద ప్రమాద స్థాయికి చేరుకుంది. వెంటనే అప్రమత్తమైన అధికారులు బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఇబ్రహీంపట్నం వీటీపీఎస్ వేడి నీటి కాలువ కట్టకు గండి పడింది. దీంతో ఇబ్రహీంపట్నం, కొండపల్లి, మైలవరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి. అటు చందర్లపాడు మండలం ముప్పాళ్ల వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. అయితే బైక్‌తో వాగు దాటేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి.. బైక్‌తో సహా కొట్టుకుపోయాడు. చివరకు చెట్టును పట్టుకుని వరద నీటిలో సదరు వ్యక్తి చిక్కుకున్నాడు. వెంటనే గ్రామస్థులు ఆ వ్యక్తిని సురక్షితంగా వడ్డుకు చేర్చారు. అయితే వరద ప్రవాహానికి బైక్ కొట్టుకుపోయింది.

# సంపాదకీయం

ఆదివారం 01-09-2024 | ప్రస్థానం తెలుగు దినపత్రిక మన దేశం..మన హక్కు

## సినిమాలపై రాజకీయాలా

నటి కంగనా రనౌత్ ఉన్నచోటుకు వివాదాలు వస్తాయో లేక వివాదాలను వెతుకుంటూ కంగనా వెళ్తారో కానీ.. కంగనా, కాంట్రవర్సీలు ఎప్పుడూ కలిసే ఉంటాయి. తాజాగా ఆమె స్వీయదర్శకత్వంలో నటించిన ఎమర్జెన్సీ మూవీ..వివాదాలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం వివాదాలతో సహవాసం చేసే కంగనా.. ఎమర్జెన్సీ మూవీతో మారోసారి కంట్రావర్సీకి కేరాఫ్‌గా మారారు. ఈ మూవీని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని ఓ వర్గం హెచ్చరిస్తుంటే.. కంగనా మాత్రం తగ్గేదే లేదంటూ కౌంటర్ ఇస్తున్నారు. మరోవైపు తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో "ఎమర్జెన్సీ" మూవీని బ్యాన్ చేసే దిశగా అడుగులు పడుతున్నాయి.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా "ఎమర్జెన్సీ" మూవీని తెరకెక్కించారు. ఇందులో కంగనా రనౌత్ కథానాయిక. అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి కీలక పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 6న మూవీని విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ చిత్రంలో తమని తప్పుగా చూపించారని సిక్కులు ఆరోపిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్‌పై బ్యాన్ విధించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు సినిమాను రిలీజ్ చేస్తే చంపేస్తామంటూ కంగనకు బెదిరింపులు కూడా వస్తున్నాయి. అయితే ఎన్ని ఆరోపణలు ఎదురైనా.. బెదిరింపులు వచ్చినా భయపడే ప్రసక్తే లేదంటున్నారు కంగనా. ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి బాలీవుడ్ నుంచి తనకు మద్దతు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కంగనా. బాలీవుడ్‌లో టాలెంట్ ఉన్నవారికి ఎలాంటి గుర్తింపు లభించదని, ఇదొక నిస్సాహాయ ప్రదేశమని సంచలన వ్యాఖ్యలు చేశారు. కంగనా తెరకెక్కించిన ఎమర్జెన్సీ చిత్రాన్ని.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇందిరాగాంధీ కుటుంబాన్ని ప్రజలకు దూరం చేయాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్‌ను నేరుగా ఎదుర్కోలేక కంగనా రూపంలో బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపిస్తున్నారు హస్తం పార్టీ నేతలు.కెరీర్ ఆరంభంలో ఆఫర్స్ లేక తాను తీవ్ర ఇబ్బందులు పడ్డానని, ఓ దశలో విదేశాలకు కూడా వెళ్లిపోవాలనుకున్నానంటూ కామెంట్స్ చేశారు. అలాగే తన సినిమాకు ఇంకా సెన్సార్ సర్టిఫికేట్ రాకపోవడంపై కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు కంగనా. తన సినిమా కోసం ఎలాంటి పోరాటం చేయడానికైనా సిద్ధమేనని..అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ప్రకటించారు.యాక్టర్ నుండి పొలిటిషియన్‌గా మారిన కంగనాకు వివాదాలు కొత్త కాదు. బంగ్లాదేశ్ ఆందోళకారులతో రైతులను కంగనా పోల్చడంపై ఇటీవల దుమారం చెలరేగింది. గతంలో కూడా సాగు చట్టాలను వ్యతిరేకించిన వాళ్లను, ఉగ్రవాదులతో పోల్చారు కంగనా. రైతుల నిరసనల వెనుక విదేశీ కుట్ర ఉందంటూ ఆరోపించారు. ప్రభాస్ ఏక్ నిరంజన్ తో మనకు పరిచయమైనా పూర్తిగా హిందీ సినిమాలకే పరిమితమైన కంగనా రౌనత్ క్రిష్ దర్శకత్వం వహించిన మణికర్ణికతో మనకు మరింత దగ్గరయ్యింది. ఫైర్ బ్రాండ్ గా పేరున్న ఈ ఉంగరాల జుత్తు అమ్మాయి స్వంతంగా డైరెక్ట్ చేసిన మూవీ ఎమర్జెన్సీ. సెప్టెంబర్ 6 విడుదల కావాల్సిన ఈ చిత్రానికి వివాదాలు చుట్టుముట్టాయి. ఇందిరాగాంధీ 1975 నుంచి 1977 వరకు విధించిన అత్యయిక పరిస్థితి దేశంలో తీవ్ర అలజడికి దారి తీసింది. పౌర హక్కులను అడ్డుకునే చట్టం కావడంతో పాటు ఎన్నికలను సైతం నిలిపేసే వ్యవస్థను తేవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.ఎమర్జెన్సీ నడిచిన 21 నెలల పాటు ఎదురుకున్న ఆనాటి స్థితిగతులను కళ్ళకు కట్టినట్టు చూపాలనే ఉద్దేశంతో కంగన రౌనత్ దాన్ని అదే టైటిల్ తో తెరకెక్కించింది. అప్పట్లో పలు వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ఇందిరాగాంధీ కొడుకు సంజయ్ గాంధీ గురించి కూడా ఇందులో కీలక ప్రస్తావన ఉందట. సదరు నటుడికి బెదిరింపు కాల్స్ వచ్చాయి. సహజంగానే కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ సినిమా పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. పలు మైనారిటీ వర్గాలతో పాటు పంజాబ్ కు చెందిన కుల సంఘాలు ఎమర్జెన్సీని నిషేదించాలని అర్జీలు పెట్టుకున్నాయి. సెన్సార్ బోర్డు సైతం ఇందులో సున్నితత్వాన్ని గుర్తించింది.గతంలో ఇదే తరహాలో ఇందూ సర్కార్ అనే మూవీ వచ్చింది. కానీ స్టార్ క్యాస్టింగ్ లేకపోవడంతో పాటు తీసిన విధానం ఆసక్తికరంగా లేకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. అందుకే ఎక్కువ కాంట్రావర్సికి చోటు దక్కలేదు. కానీ ఇప్పుడు కంగనా రౌనత్ లాంటి పేరున్న ఆర్టిస్ట్ తీయడంతో ఎక్కడ లేని ప్రచారం వచ్చేసింది. అధికారంలో ఉన్నది బిజెపి ప్రభుత్వం కాబట్టి క్లియరెన్స్ వస్తుందనే కామెంట్ల నేపథ్యంలో ఒకవేళ వివాదం కోర్టు మెట్లు ఎక్కితే ఎలాంటి తీర్పు వస్తుందో చూడాలి. మోక్షం దక్కించుకుని బయటికి వచ్చాక నిజంగా ఊహించినట్టు వివాదాస్పద అంశాలు ఉంటే మాత్రం కంగనాకు ఇబ్బందే.కేంద్ర తీసుకున్న చర్యల వల్లే పరిస్థితి అదుపులో ఉందని, లేకుంటే దేశంలో బంగ్లాదేశ్ తరహా పరిస్థితికి దారి తీసేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు కంగనా.కంగనా వ్యాఖ్యలతో భగ్గుమన్నారు కాంగ్రెస్ నేతలు. రైతులను ఉగ్రవాదులతో పోల్చిన కంగనాను, బీజేపీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీంతో రంగంలోకి దిగిన బీజేపీ హైకమాండ్.. కంగనా వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని వివరణ ఇచ్చింది. రైతులపై కంగనా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ, భవిష్యత్‌లో ఇలాంటి కామెంట్స్ చేయవద్దని హెచ్చరించింది. ఆ వివాదం సద్దుమణిగిందో లేదో, ఎమర్జెన్సీ మూవీతో మరోసారి కాంట్రవర్సీలో చిక్కుకున్నారు నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్.ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు.

## అమ్మో... జగనన్న కాలనీలు...

శ్రీకాకుళం, ఆగస్టు 31 శ్రీకాకుళం జిల్లాలో సగానికిపైగా జగనన్న కాలనీలు నివాసయోగ్యంగా లేక ఖాళీగా ఉండిపోయాయి. ఊరికి దూరంగా కట్టిన ఈ ఇళ్లలో చేరేందుకు లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. 'నవ రత్నాలు–అందరికీ ఇళ్లు' పేరుతో వైఎస్ఆర్ జగనన్న ఇళ్ల పథకానికి 2021లో శ్రీకారం చుట్టింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టింది. రెండు దశల్లో ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లులేని పేదల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. అర్హులైనవారిని గుర్తించి జాబితాలు రూపొందించారు. ఆ మేరకు ఎక్కడ ఎంత మందికి ఇళ్లు ఇవ్వాలో గుర్తించి ఆ మేరకు ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి లే అవుట్లు అభివృద్ధి చేశారు. పట్టణ, నగర ప్రాంతాల లబ్ధిదారు లకు ఒకటింపావు సెంటు, గ్రామీణ లబ్ధిదారులకు సెంటు చొప్పున స్థలాలు కేటాయించి లే అవుట్లు వేశారు. ఒక్కో ఇంటికి ప్రభుత్వ సబ్సిడీ రూ.1.80 లక్షలు ఇవ్వగా, నిర్మాణానికి అయ్యే మిగతా మొత్తాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పించే ఏర్పాటు చేసింది. ఆ మేరకు కేటాయించిన ప్లాట్లలో లబ్దిదారులను పెట్టి జియోట్యాగ్ కూడా చేయించి, దస్తావేజులు కూడా ఇచ్చారు. లబ్ధిదారుడి వెసులుబాటును బట్టి ప్రభుత్వమే నిర్మించిఇవ్వడం లేదా లబ్ధి దారులే సొంతంగా నిర్మించుకునే అవకాశంఇచ్చింది. ఆ మేరకు శ్రీకాకుళం జిల్లాలో 790 లే అవుట్లలో 33,285 ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో 708 లే అవుట్లలోనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. అయితే వీటిలోనూ చాలావరకు అసంపూర్తిగానే ఉన్నాయి. 8846 ఇళ్లు మాత్రమే ఇప్పటివరకు పూర్తి అయ్యాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయిజగనన్న కాలనీల్లో చాలా వాటిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమైనా పూర్తి అయిన వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పిం చకపోవడం వల్ల లబ్ధిదారులుఆసక్తి చూపడంలేదు. జనావాసాలకు దూరంగా కొండలు, గుట్టల సమీపంలో లే అవుట్లు వేయడం వల్ల తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలన్నింటినీ కొత్తగా కల్పించాల్సిన పరిస్థితి. కానీ అధికారులు ఆ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా కాలనీల్లో చిన్నపాటి వర్షా లకే నీటితో నిండిపోయి, అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఎక్కడో దూరప్రాంతాల నుంచి విద్యుత్ లైన్లు పొడిగించి కాలనీలకు కరెంటు ఇవ్వడం అనేక సమస్యలతో కూడుకున్నది కావడంతో చాలా కాలనీల్లో మెయిన్ లైన్లు వేయడంలోనే జాప్యం జరుగుతోంది. అవి పూర్తి అయితే తప్ప ఇంటింటికీ కనెక్షన్ ఇచ్చే అవ కాశం ఉండదు. అలాగే రోడ్లు, కాలువల నిర్మా ణాలు నత్తనడకన సాగుతున్నాయి.లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో 114 ఇళ్లతో కాలనీ ఏర్పాటు చేయగా ఇప్పటికీ అక్కడ 40 ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. వర్షం పడితే కాలనీ చెరువులా మారిపోతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. నరసన్నపేట మండలం ఉర్లాంలో పంట పొలాలకు వెళ్లే గోర్జి మార్గంలో ఆక్రమణలు తొలగించి లే అవుట్ వేశారు. అక్కడ 55 మందికి ఇళ్లు మంజూరు కాగా 45 మంది నిర్మాణాలు పూర్తి చేసి నివాసం ఉంటున్నారు. అయితే రహదారిని అభివృద్ధి చేయకపోవడం, మురుగు కాలువలు నిర్మించకపోవడంతో వర్షాలు పడినప్పుడు నానా అవస్థలు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రుని వలసలో 200 ఇళ్లతో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 15 కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీకి కూడా కాలువలు, రోడ్లు లేవు. శ్రీకాకుళం రూరల్ మండలం వాకలవలస జగనన్న కాలనీలో 1780 మందికి ఇళ్లు కేటాయించగా కేవలం వంద కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. మరో వంద కుటుంబాలు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశా లకు సిద్ధమైనా వర్షాలకు కాలనీ అంతా జలమయం కావడంతో వెనుకంజ వేశారు.దూరాభారంతో అమ్మకాలులబ్ధిదారులను మరో కీలక సమస్య ఇబ్బందిపెడుతోంది. జిల్లాలోని మెజారిటీ కాలనీలను కొండలు, గుట్టలు, లోతట్టు ప్రాంతాల్లో కాలనీ లేఅవుట్లు వేశారు. దాదాపు అవన్నీ జనావాసాలకు,ఊళ్లకు దూరంగా ఉన్నాయి.

అదే సమయంలోఇళ్లు మంజూరైన వారిలో అధికశాతం పేదవర్గాలకు చెందినవారే. ఊళ్లలో చిన్నాచితకాపనులు చేసుకుని పొట్టపోసుకునేవారే. ఇప్పుడువారందరూ ఊరికి దూరంగా ప్రభుత్వం ఇచ్చినఇళ్లలోకి వెళితే ఉపాధి కోల్పోయే ప్రమాదముంది.ఉపాధి కోసం రోజూ ఆ కాలనీల నుంచి ఊళ్ల లోకి రావాలంటే దూరాభారం, ఖర్చులతోకూడుకున్నది కావడంతో ఉపాధి వదులుకుని ఆఇళ్లలో చేరేందుకు చాలామంది లబ్ధిదారులు ఇష్టపడటం లేదు. అదే సమయంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నిర్దేశించి యూనిట్ కాస్ట్ ఏమాత్రం సరిపోవడంలేదు. అలాగే సబ్సిడీ పోనుమిగతా మొత్తాన్ని నెలవారీ వాయిదాల్లో చెల్లించడం కూడా భారమేనని లబ్ధిదారులు భావిస్తున్నారు. చాలామంది జగనన్న ఇళ్లను అమ్మేసుకుంటున్నారు. సగం నిర్మించి వదిలేసినఇళ్లను, తమకు కేటాయించిన స్థలాలను బేరం పెట్టి అమ్మేస్తున్నారు. శ్రీకాకుళం నగరానికి సమీపంలోఉన్న ఎచ్చర్ల మండలం కుశాలపురం పారిశ్రామికవాడ వెనుక 80 మంది లబ్ధిదారులకు ఇళ్లుమంజూరు చేయగా అక్కడ చాలామంది మధ్యవర్తుల ద్వారా వాటిని విక్రయించేస్తున్నారు. కాగాఅర్హతలు లేకపోయినా పరపతితో, బోగస్ పత్రాలతో ఇళ్లు పొందినవారిలో ఎక్కువమంది వాటిని అమ్మేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది .కుశాలపురంలోనే కాకుండా జిల్లాలోని దాదాపుఅన్ని కాలనీల్లోనూ విక్రయాలు కొనసాగుతున్నాయి. దళారులు ఇదే పనిలో నిమగ్నమైకమీషన్ల రూపంలో పెద్ద ఎత్తున సంపాదించుకుంటున్నారు. ఎన్నికల్లో వైకాపా ఓడిపోయి ఎన్డీయేకూటమి ప్రభుత్వంలోకి రావడంతో అసంపూర్తిగా ఉన్న జగనన్న కాలనీల పరిస్థితి డోలాయమానంలో పడింది. లబ్ధిదారులు ఇళ్లు అమ్మేసుకుంటున్నారన్న ఫిర్యాదులు సైతం ప్రభుత్వానికిఅందుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వంజగనన్న కాలనీల విషయంలో ఎలాంటి నిర్ణయంతీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

## ముగ్గురు ఎంపీలు క్లారిటీ ఇచ్చేశారు...

విజయవాడ, ఆగస్టు 31, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి నడుస్తోంది. ఇద్దరు రాజ్యసభ ఎంపీలు పార్టీతో పాటు రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. దీంతో వారి బలం 9కి పడిపోయిదంది. ఈ తొమ్మిది మందిలోనూ ఆరేడుగురు పార్టీ మారిపోతారని విస్తృత ప్రచారం జుగుతోంది. ఈ ప్రచారాన్ని ఖండిస్తూ ముగ్గురు ఎంపీలు ప్రకటనలు విడుదల చేశారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారబోమని ప్రకటించారు. వారు ముగ్గురు ఎవరంటే విజయసాయిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆర్ . కృష్ణయ్య. వైసీపీకి రాజీనామా చేయబోయే ఎంపీల్లో పిల్లి సుభాష్ చంద్రబోస్ పేరు కూడా జోరుగా వినిపించింది. ఆయన వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తామెవరం వైసీపీని వీడేది లేదని స్పష్టం చేశారు. తమకు జగన్ ఎలాంటి అన్యాయం చేయలేదన్నారు. తాను రాజీనామా చేసినా సీటు మళ్లీ వైసీపీకి రాదని అలాంటప్పుడు రాజీనామా చేయడం కూడా ద్రోహమేనన్నారు. వైసీపీకి తాము ద్రోహం చేయబోవడం లేదన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పిల్లి సుభాష్ తో పాటు మోపిదేవి వెంకటరమమలు వారి వారి నియోజకవర్గాల్లో ఓడిపోయినప్పుడు జగన్ మంత్రి పదవులు ఇచ్చారు. అయితే కొద్ది రోజులకే శాసనమండలిని రద్దు చేస్తున్నామని చెప్పి వారితో రాజీనామాలు చేయించి రాజ్యసభ పదవులు ఇచ్చారు. అటు మండలిని రద్దు చేయలేదు.. వీరు రాజీనామా చేసిన ఎమ్మెల్సీ సీట్లు వేరే వారికి ఇచ్చారు. ఇటీవల రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తన కుమారుడికి టిక్కెట్ కోసం పిల్లి సుభాష్ పట్టు బట్టి సాధించుకున్నారు. అయితే ఆయన విజయ సాధించలేదు.తెలంగాణకు చెందిన ఆర్. కృష్ణయ్య కూడా వైసీపీని వీడే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. ఆయనకు కూడా వైసీపీ రాజ్యసభ సభ్యత్వాన్ని ఇచ్చింది. ఏపీకి ఎన్నికల సమయంలో ఆయన ప్రచారం చేశారు. అయితే వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనరు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేశారన్న ప్రచారం ఉంది. ఆయన కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి.. టీడీపీ లేదా బీజేపీలో చేరుతారన్న ప్రచారం ఊపందుకుంది. గతంలో ఆర్.కృష్ణయ్య టీడీపీలోనే ఉండేవారు. ఎల్బీనగర్ నుంచి ఎమ్మెల్యేగా పని చేశారు. తర్వాత వైసీపీలో చేరారు. అయితే తన గురించి తెలిసిన వారెవరూ పార్ట మారుతారని చెప్పరని ఆయన అంటున్నారు. విజయసాయిరెడ్డి కూడా తాను పార్టీ మారడం లేదని సోషల్ మీడియాలో ప్రకటించారు. నిజానికి విజయసాయిరెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరగలేదు. కానీ ఆయన వివరణ ఇచ్చారు. మరో వైపు ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు మరికొంత మంది పార్టీ మారుతారన్న ప్రచారం ఊపందుకుంది. వారితో కూడా వివరణ ప్రకటనలు ఇప్పించాలని వైసీపీ నేతలు భావిస్తున్నారు.

## రోజా క్లారిటీ ఇచ్చేశారుగా...



తిరుపతి, ఆగస్టు 31,జగన్ కు రోజా షాక్ ఇవ్వనన్నారా? వైసీపీకి గుడ్ బై చెప్పనున్నారా? ఈ మేరకు సంకేతాలు ఇచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసిపి ఓటమి తర్వాత రోజా ఎక్కడా కనిపించడం లేదు. జగన్ పెట్టిన సమావేశాలకు హాజరు కావడం లేదు. సొంత నియోజకవర్గం నగిరి వైసీపీని కూడా పట్టించుకోవడం లేదు. ఈ 80 రోజుల్లో ఒకటి రెండు సార్లు మాత్రమే ఆమె స్పందించారు. తరువాత కనిపించకుండా వెళ్ళిపోయారు. అయితే ఆమె భర్త తమిళ దర్శకుడు కావడంతో.. తమిళనాడు వెళ్ళిపోయారని ప్రచారం సాగింది. తమిళ సినిమా రంగం తో పాటు బుల్లితెరపై దృష్టి పెట్టారని.. పనిలో పనిగా విజయ్ కొత్త పార్టీలో చేరుతారని పెద్ద ఎత్తున టాక్ నడిచింది. సోషల్ మీడియాలో సైతం ఇదే వైరల్ అంశంగా మారింది. అయితే దానికి ఇంతవరకు ఎవరు ధ్రువీకరించలేదు. ఆమె సైతం నోరు తెరవలేదు. కానీ ఆమె స్పష్టమైన సంకేతాలు మాత్రం పంపించగలిగారు. వైసీపీని వీడుతానని పరోక్షంగా సంకేతాలు పంపారు.రోజా సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా పదవి బాధ్యతలు చేపట్టారు. నగిరి నుంచి టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2009లో వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. కానీ ఇంతలో వైయస్సార్ అకాల మరణం చెందారు. అటు తరువాత జగన్ వైసీపీని ఏర్పాటు చేశారు. అదే పార్టీలో చేరారు రోజా.2014, 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున నగిరి నియోజకవర్గం నుంచి రోజా గెలిచారు. మంత్రివర్గ విస్తరణలో జగన్ ఆమెకు ఛాన్స్ ఇచ్చారు. అయితే గత ఐదేళ్లుగా రోజా దూకుడుగా వ్యవహరించారు. చాలా సందర్భాల్లో వివాదాస్పదం అయ్యారు. కానీ ఈ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. గత ఐదేళ్ల కాలంలో ఆమె వ్యవహరించిన తీరుతో ప్రత్యర్థులకు టార్గెట్ అయ్యారు. అందుకే ఏపీని విడిచి తమిళనాడు వెళ్లిపోయారని ప్రచారం సాగింది.అయితే తమిళనాడులో టీవీ చానల్స్ లో షో చేయనున్నారని కూడా తెలుస్తోంది. ఇంకోవైపు విజయ్ ఏర్పాట్లు చేసిన కొత్త పార్టీలో చేరతారని కూడా ప్రచారం సాగింది.అయితే వైసీపీని వీడుతానని మాత్రం రోజా ప్రకటించలేదు. అయితే సోషల్ మీడియా ద్వారా మాత్రం సంకేతాలు ఇవ్వగలిగారు. ఫేస్బుక్, ఇన్ స్థా, వాట్సాప్ లలో రోజా యాక్టివ్ గా ఉండేవారు. డీపీలుగా ఆమె వైసీపీ అధినేత జగన్ ఫోటోలతో పాటు పార్టీ జండాలను పెట్టుకునేవారు. కానీ గత రెండు రోజులుగా వాటిని తొలగించారు. ఎక్కడ జగన్ పేరు, ఫోటో లేకుండా జాగ్రత్త పడ్డారు. తరచూ తమిళనాడు సీఎం స్టాలిన్ ను కలుస్తున్నారు. దీంతో ఆమె వైసీపీకి గుడ్ బై చెప్పనున్నారని ప్రచారం ప్రారంభమైంది. దీనిని కూడా ఆమె ఖండించకపోవడం అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.

### గిరిజన విద్యార్థుల అస్వస్థత పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆరా

విజయవాడ..అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం, కొర్రాయి పంచాయతీ జాముగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రి పాలైన విద్యార్థులు ఆరోగ్యం పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆరా తీసారు.జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ తో ఫోన్ లో పురంధేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అరకు కు ఎంతదూరం అనే విషయాలతో పాటు మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ ను అడిగారు. ఎందువల్ల అస్వస్థత కు గురయ్యారు అనే విషయం ఆరా తీస్తూ వారికి ఆహారం నాణ్యత పై జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారుఝ

## ఇక్కడ పాలిటిక్స్ మాట్లాడితే వారి పోరాటాన్ని వృథా చేసినట్లే : రెజ్లర్ వినేశ్ ఫోగాట్



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ శివార్లలోని శంభు సరిహద్దులో రైతులు చేస్తున్న ఆందోళనకు రెజ్లర్ వినేశ్ ఫోగాట్ మద్దతు ప్రకటించారు. పంటలకు కనీస మద్దతు ధర అంశానికి చట్టబద్ధత కల్పించాలని, తమ ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి రైతులు చేస్తున్న ఆందోళన ఇవాళ్టితో 200వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో ఇవాళ ఢిల్లీ పరిసరాల్లోని ఖనౌరీ, శంభు, రతన్‌పుర బార్డర్లను ముట్టడించాలని రైతులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో వినేశ్ ఫోగాట్ వారికి మద్దతు ప్రకటించారు. శంభు బార్డర్‌కు వెళ్లి రైతుల ఆందోళనలో పాల్గొన్నారు. వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులు వినేశ్ ఫోగాట్‌ను సత్కరించారు. ఆమె మెడలో పూలమాల వేసి సన్మానించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే మీరు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా..? అన్న ప్రశ్నకు వినేశ్ ఫోగాట్ సమాధానమిచ్చారు. ఇప్పుడు తాను రాజకీయాలు మాట్లాడనని చెప్పారు. తాను తన కుటుంబాన్ని (రైతులు) కలిసేందుకు వచ్చానని అన్నారు.ఇక్కడ రాజకీయాలు మాట్లాడితే వారి (రైతుల) పోరాటాన్ని, సంఘర్షణను వృథా చేసినట్లే అవుతుందని ఫోగట్ వ్యాఖ్యానించారు. ఇక్కడ మీడియా ఫోకస్ చేయాల్సింది తనమీద కాదని, రైతుల మీద ఫోకస్ చేయాలని, ఇది తన అభ్యర్థన అని ఆమె అన్నారు. తాను అథ్లెట్‌నని, ఈ దేశం తనదని, తాను కేవలం రాష్ట్రానికే పరిమితమై చేసేదేమీ ఉండదని చెప్పారు. ప్రస్తుతం నా దేశం సమస్యల్లో ఉన్నదని, రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని వినేశ్ డిమాండ్ చేశారు.

## రిపేరు కోసం తీసుకెళుతుండగా కూలిపోయిన హెలికాప్టర్

డెహ్రాడూన్: కేదార్ నాథ్ రూట్ లో ఓ పాడయిపోయిన హెలికాప్టర్ ను ఎంఐ–17 అనే పెద్ద హెలికాప్టర్ తో తరలిస్తుండగా లించోలీ ప్రాంతంలోని థరు బేస్ క్యాంప్ వద్ద శనివారం కట్టిన తీగలు తెగిపోయి కూలింది. ఆ హెలికాప్టర్ ను కేదార్ నాథ్ హెలిపాడ్ నుంచి ఎయిర్ లిఫ్ట్ చేశారు. రిపేరు కోసం గౌచర్ ఎయిర్ స్ట్రిప్ కు తీసుకెళుతుండగా ఉదయం 7 గంటలకు ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. "థరు క్యాంప్ ప్రాంతంలో కేదార్ నాథ్ యాత్రికులు, స్థానికులు ఉన్నప్పటికీ ఎంఐ–17 పాయిలెట్ చాకచక్యంతో ఆ హెలికాప్టర్ జనానికి దూరంగా పడేలా జాగ్రత్త పడ్డాడు" అని అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం వాటిల్ల లేదని రుద్రప్రయాగ్ విపత్తు నిర్వహణాధికారి నందన్ సింగ్ రజ్వార్ తెలిపారు. మందాకినీ నది వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుందని కూడా ఆయన తెలిపారు.



## రాజేంద్రనగర్ లో 15 షెడ్లు కూల్చివేత

రంగారెడ్డి: అక్రమార్కుల గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ అప్పచెరువును వద్ద అక్రమ నిర్మాణాలను హైడ్రా తొలగిస్తుంది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య షెడ్ ల నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగిస్తున్నారు. ఇప్పటివరకు 15 షెడ్లను తొలగించినట్టు సమాచారం. అప్పచెరువు మొత్తం విస్తీర్ణం 34 ఎకరాలు కాగా మూడు ఎకరాలు కబ్జా చేసి గోడౌన్లు నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. ఎఫ్ టిఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని హైడ్రా ఆదేశించిన విషయం తెలిసిందే.శుక్రవారం రాంనగర్ మణెమ్మ వీధిలో రోడ్డును ఆక్రమించిన నిర్మించిన రెండు కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. గతంలో ఎఫ్ టిఎల్ పరిధిలో ఉన్న ఎన్ కన్వెషన్ కూల్చివేసిన విషయం తెలిసిందే.



## గల్లా, నాగబాబులకు రాజ్యసభ పదవులు

విజయవాడ, ఆగస్టు 31 వైసీపీతో పాటు పదవులకు రాజీనామా చేశారు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు . త్వరలో వారు టిడిపిలో చేరనున్నారు. అయితే టిడిపి వారికి రాజ్యసభ పదవులు ఇస్తుందా?లేక వేరే హామీ ఉందా? అన్నది తెలియాల్సి ఉంది. అయితే వీలున్నంతవరకు కొత్తవారిని రాజ్యసభకు ఎంపిక చేస్తుందన్నది ఒక ప్రచారం ఉంది. బీదా మస్తాన్ రావు సుదీర్ఘకాలం టిడిపిలోనే కొనసాగారు. ఆయన టిడిపి మనిషే. కానీ వైసీపీ బలవంతంగా లాక్కుంది. రాజ్యసభ పదవి ఆఫర్ చేసింది. దీంతో పార్టీ మారాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. అయితే ఇప్పుడు బీదా మస్తాన్ రావు రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చే పరిస్థితి ఉంది. మరోవైపు మోపిదేవి వెంకటరమణకు సైతం ఎమ్మెల్సీ ఆఫర్ ఉన్నట్లు సమాచారం. ఆయన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇవ్వడంతోనే టిడిపి వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే వీరిద్దరి స్థానంలో ఎవరిని నియమిస్తారు అన్నది ఇప్పుడు ప్రధానంగా చర్చ నడుస్తోంది.టిడిపిలో రాజ్యసభ పదవుల ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా మంది పోటీ చేయలేదు. కొందరు సీనియర్లకు సీట్లు దక్కలేదు. అటువంటి వారంతా పెద్దల సభలో పదవులు కోరుకుంటున్నారు. అయితే ఈసారి మాత్రం గల్లా జయదేవ్ కి చంద్రబాబు రాజ్యసభ పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. గత రెండుసార్లు గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు జయదేవ్. కానీ ఎన్నికలకు ముందు అనూహ్యంగా పోటీ నుంచి తప్పుకున్నారు. అందుకే ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. మంచి వాగ్దాటి, జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు ఉన్న జయదేవ్ అయితే బాగుంటుందన్న అభిప్రాయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలుస్తోంది.ఇక మరో రాజ్యసభ సీటును మెగా బ్రదర్ నాగబాబుకి ఇస్తారని ప్రచారం సాగుతోంది. ఎన్నికల్లో జనసేనతో పాటు కూటమి గెలుపునకు నాగబాబు కృషి చేశారు. 2019 ఎన్నికల్లో నరసాపురం ఎంపీగా పోటీ చేసి గణనీయమైన ఓట్లు సొంతం చేసుకున్నారు. ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తానని భావించారు. పొత్తులో భాగంగా ఆ సీటును బిజెపికి కేటాయించడంతో సీఎం రమేష్ పోటీ చేశారు. పొత్తు ధర్మం కోసం ఆ సీటును త్యాగం చేశారు నాగబాబు. అప్పట్లోనే రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం నడిచింది. మధ్యలో టీటీడీ చైర్మన్ పోస్ట్ తో పాటుకార్పొరేషన్ పదవి ఆఫర్ చేసినా నాగబాబు తిరస్కరించారు. రాజ్యసభ పదవి కోసమే ఆయన నామినేటెడ్ పదవులను తిరస్కరించినట్లు తెలుస్తోంది.నాగబాబుకు రాజ్యసభ పదవితో పాటు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. ఈ మేరకు చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. అందుకే టీటీడీ అధ్యక్ష పదవి ఇస్తామని చెప్పినా నాగబాబు పెద్దగా ఆసక్తి చూపలేదు. అదే జరిగితే మెగా అభిమానులకు పండగే. మరోవైపుఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా గల్లా జయదేవ్ ను ఎంపిక చేస్తారని తొలుత ప్రచారం జరిగింది. కానీ ఎంపీగా ఉండేందుకే జయదేవ్ ఇష్టపడుతున్నారు. మొత్తానికి అయితే ఇద్దరు రాజ్యసభ సభ్యులు రాజీనామా నేపథ్యంలో నాగబాబు, జయదేవ్ పెద్దల సభలో అడుగు పెట్టడం ఖాయమని తెలుస్తోంది.

## వాష్ రూమ్ వీడియోలు.. డార్క్ వెబ్ విక్రయం..?

విజయవాడ, ఆగస్టు 31,ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో.. యువతుల వాష్ రూమ్ లలో రహస్య కెమెరాల ఏర్పాటు వ్యవహారం సంచలనంగా మారింది. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ కృష్ణాజిల్లాలోని అత్యంత ప్రముఖమైనది. కాలేజీ హాస్టల్ లో యువతుల బాత్ రూం లలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేశారని కొంతమంది విద్యార్థినులు రాత్రిపూట ఆందోళనకు దిగారు.. ఓ విద్యార్థిపై అనుమానం వ్యక్తం చేశారు. అతనిపై ముకుమ్మడిగా దాడి చేశారు. కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఆ హాస్టల్ వద్దకు వచ్చారు.. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.. ఈ వ్యవహారం సంచలనంగా మారడంతో నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. కృష్ణాజిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను సంఘటన స్థలానికి పంపించింది. వారు కింది స్థాయికి సిబ్బందితో కలిసి కళాశాల విద్యార్థినులతో మాట్లాడారు. అక్కడ జరిగిన సంఘటనకు సంబంధించి కీలక విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ ఘటనకు అదే హాస్టల్లో ఉంటున్న బీటెక్ ఫైనల్ విద్యార్థిని కారణం అని తెలుస్తోంది. ఆమె స్నేహితుడు బెదిరింపులకు గురి చేయడంతో భయపడి ఇలాంటి దారుణానికి పాల్పడిందని ప్రచారం జరుగుతోంది. అయితే ఆ యువతి తండ్రి ఒక రాజకీయ నాయకుడని స్థానికులు చెబుతున్నారు.గుడివాడ సమీపంలో ఈ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఉంది. విద్యార్థినుల వాష్ రూం లలో రాసి కెమెరాలను ఏర్పాటు చేసి.. వారి వీడియోలు చిత్రీకరించి..డార్క్ వెబ్ కు విక్రయిస్తున్నారని తెలుస్తోంది. ఇలా ఏకంగా 300 దాకా వీడియోలు రికార్డు చేశారని..వాష్ రూం లలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసింది కూడా ఓ విద్యార్థిని అని.. ఆమె అదే కాలేజీలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతోందని తెలుస్తోంది. తన స్నేహితుడి బెదిరింపులకు భయపడి ఆమె ఈ దారుణానికి పాల్పడిందని తెలుస్తోంది. చివరి సంవత్సరం చదువుతున్న ఆ విద్యార్థిని.. అదే కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని ప్రేమించింది. కొద్దిరోజుల క్రితం వారిద్దరు ఓయో రూమ్ కు వెళ్లారు. వారిద్దరూ ఏకాంతంగా గడిపారు. ఆదర్శాలను ఆమె స్నేహితుడు తన ఫోన్ లో రికార్డ్ చేశాడు. ఆ తర్వాత ఆ వీడియోను తన స్నేహితులకు పంపించాడు. వారంతా ఆ వీడియోను చూపిస్తూ ఆ విద్యార్థినిని బెదిరించడం మొదలుపెట్టారు. తాము చెప్పినట్టు చేయాలని.. లేకపోతే ఆ వీడియోలను బయటికి విడుదల చేస్తామని హెచ్చరించడం మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్ లో రహస్య కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో ఆమె తట్టుకోలేక ఈ దారుణానికి పాల్పడింది.. ఇలా కొంతకాలంగా ఆ విద్యార్థినుల వీడియోలను రికార్డు చేయడం.. ఆ తర్వాత వాటిని రోజువారీ మాదిరిగా డార్క్ వెబ్ కు ఆ విద్యార్థులు విక్రయిస్తున్నారని తెలిసింది.అయితే ఈ వ్యవహారం రెండు నెలల నుంచి గుట్టుగా సాగుతోంది. వారం క్రితం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని విద్యార్థినులు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఆ కాలేజీ ప్రిన్సిపల్ ఆ యువతి తండ్రికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆ సమయంలో తన కుమార్తెకు బుద్ధి చెప్పాల్సిన అతను.. ఏకంగా ప్రిన్సిపాల్ మీదకే గరమయ్యాడు. తన కుమార్తె పేరు బయటకు వస్తే కళాశాల మీద మాదకద్రవ్యాల కేసు పెట్టించి మూసి వేయిస్తానని హెచ్చరించాడు. దీనికి సంబంధించిన వాట్సప్ స్క్రీన్ మెసేజ్ షాట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.రహస్య కెమెరాలు ఏర్పాటు చేసిన ఘటనలో చివరి సంవత్సరం చదువుతున్న అబ్బాయిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.. అయితే ఈ వ్యవహారం బయటకు రావడంతో ఆ కాలేజీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది

# బెజవాడ ఎంపీ శాపగ్రస్తమా

### పొలిటికల్ కెరీర్ ఫుల్ స్టాప్పేనా

విజయవాడ, ఆగస్టు 31 విజయవాడ. ... ఆంధ్రుల ఆర్థిక రాజదాని. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనూ బెజవాడ స్థానం అదే. ఏపీ రాజకీయాల్లో ఎన్నో కీలక మలుపులకు విజయవాడ కేంద్రం అయింది. అంత గొప్ప చరిత్ర ఉన్న విజయవాడ నుండి ఎంపీ గా గెలవడం అంటే మాటలు కాదు. బెజవాడ ఎంపీలు ఏపీలో చాలా పవర్ ఫుల్ అనే స్థాయిలో పాలిటిక్స్ నడిపారు. అయితే అంత పెద్ద రాజకీయ నాయకులకూ బెజవాడ ఎంపీ స్థానం పవర్ తో పాటు ఒక శాపాన్ని కూడా ఇస్తుందా అనిపిస్తుంది వాళ్ల చరిత్ర చూస్తుంటే. బెజవాడ ఎంపీగా పనిచేసిన వాళ్ళలో చాలామంది ఆ తరువాత రాజకీయాలకు గుడ్ బై కొట్టేయడమే దానికి కారణం. వద్దే శోభనాద్రీశ్వర రావు.. లగడపాటి రాజ గోపాల్.. కేశినేని నాని...లాంటి పాపులర్ పొలిటీషియన్ లు కూడా బెజవాడ ఎంపీగా చక్రం తిప్పి తరువాత రాజకీయ సన్యాసం తీసుకున్న వారే కావడం గమనార్హం. అంతే కాదు వీరంతా విజయవాడ నుండి రెండేసి సార్లు ఎంపీగా గెలవడం మరో విశేషం.

వద్దే శోభనాద్రీశ్వర రావు

ఈ జనరేషన్ వాళ్ళకి తెలుసో లేదో కానీ ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఒక వెలుగువెలిగిన వ్యక్తి వద్దే శోభనాద్రీశ్వర రావు. 1978 లో తొలిసారి ఎమ్మెల్యే గా ఉయ్యూరు నుండి గెలిచిన ఆయన ఆ తరువాత 1984,1991 ల్లో రెండు సార్లు విజయవాడ నుండి ఎంపీ గా గెలిచారు. జాతీయ రాజకీయాల్లో గట్టి పాత్ర పోషించారు. అందుకే ఆయనకు 1997-99 మధ్య కాలం లో ఢిల్లీ లో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవి దక్కింది. 1999 లో మైలవరం నుండి ఎమ్మెల్యే గా గెలిచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ఆ తరువాత రాజకీయ సన్యాసం తీసుకున్నారు. ప్రస్తుతం రైతు సమస్యలపై స్వచ్ఛందంగా మాట్లాడుతూ కనపడుతుంటారు తప్ప యాక్టివ్ పాలిటిక్స్ జోలికి వెళ్ళడం లేదు.

లగడపాటి రాజ గోపాల్

వైఎస్ఆర్ మరణం తర్వాత 2009 నుండి 2014 వరకూ ఏపీ రాజకీయాల్లో అత్యంత కీలకమైన వ్యక్తి ఎవరూ అంటే గుర్తుకు వచ్చే నాలుగైదు పేర్లలో లగడపాటి ఒకరు. సమైక్యాంధ్ర ఉద్యమానికి ఆయనే ముఖచిత్రం . వ్యాపార వేత్తగా రాజకీయాల్లోకి వచ్చిన లగడపాటి 2004, 2009 ఎన్నికల్లో రెండు సార్లు బెజవాడ నుండి ఎంపీగా గెలుపొందిన ఆయన తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్నప్పుడు సమైక్యాంధ్ర వాయిస్ ను బలంగా వినిపించారు .ఒకానొక దశలో కేసీఆర్ తో ఢిల్లీ స్థాయిలో సై అంటే సై స్థాయిలో రాజకీయాలు నడిపారు. అప్పట్లో ఎన్నికల ఫలితాలపై సర్వేలు చేయించి వాటి ఫలితాలు ముందుగానే చెప్పేవారు.చాలాసార్లు ఇవి నిజం కావడం తో లగడపాటిని ఆంధ్రా ఆక్టోపస్ అని పిలిచేవారు.అయితే పార్లమెంట్ లో తెలంగా?ణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పాస్ అయితే రాజకీయ సన్యాసం చేస్తానని శపథం చేసిన రాజ గోపాల్ ఆమాటకు కట్టుబడి 2014 లో రాజకీయ సన్యాసం తీసుకున్నారు. అడపా దడపా ఆయన పేరు రాజకీయాల్లో వినిపిస్తున్నా ..లగడపాటి మాత్రం యాక్టివ్ పాలిటిక్స్ వైపు చూడడం లేదు

కేశినేని శ్రీనివాస్ అలియాస్ నాని

గత పదేళ్లు గా విజయవాడ అంటే కేశినేని నాని అనే స్థాయిలో స్థానికంగా పేరు తెచ్చుకున్నారు కేశినేని శ్రీనివాస్ . ఉమ్మడి ఏపీలో కేశినేని ట్రావెల్స్ పేరుతో రవాణా రంగం లో ఒక చక్రం తిప్పిన ఆయన 2014,2019 ఎన్నికల్లో విజయవాడ ఎంపీగా గెలిచారు. 2019లో అయితే ఆయన పోటీచేసిన పార్టీ ఘోరంగా ఓడిపోయినా ఆ పార్టీ నుండి గెలిచిన ముగ్గురు ఎంపీల్లో కేశినేని నాని ఒకరు. ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడే నైజం కేశినేని నాని సొంతం.అయితే అదే ఆయనకు మైనస్ కూడా అయ్యింది అంటారు ఎనలిస్ట్ లు.చిన్న చిన్న కారణాలకు సైతం కోపం తొందరగా తెచ్చుకునే ఆయన తమ్ముడి తో ఉన్న విభేదాలతో పార్టీ మారి చివరకు తమ్ముడు కేశినేని శివనాథ్ చేతిలో ఓడిపోయారు. దానితో రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించి పొలిటికల్ గా సైలెంట్ అయిపోయారు .

చెన్నుపాటి విద్య

ప్రముఖ హేతువాది గోరా (గోపరాజు రామచంద్ర రావు కుమార్తె చెన్నుపాటి విద్య కూడా విజయవాడ నుండి రెండుసార్లు ఎంపీ గా గెలుపొందారు. 1980లో తొలిసారి 1989లో రెండోసారి బెజవాడ ఎంపీ గా గెలిచిన ఆమె స్త్రీ సంక్షేమం కోసం పాటుబడ్డారు. తరువాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా జరిగిన ఆమె సమాజ సేవ లోనే కాలం గడిపారు.

పర్వతనేని ఉపేంద్ర

1996,1998 ఎన్నికల్లో విజయవాడ ఎంపీ గా పనిచేసిన పర్వతనేని ఉపేంద్ర ఏపీ రాజకీయాల్లో బలమైన ముద్రే వేశారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తొలిరోజుల్లో ఆయనకు అండగా ఉన్న వ్యక్తుల్లో ఉపేంద్ర కూడా ఒకరు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రసార సమాచార శాఖ మంత్రిగా పనిచేసిన ఉపేంద్ర ప్రసార భారతి బిల్లు ను తేవడం లో కీలక పాత్ర పోషించారు. తరువాత కాంగ్రెస్ లోకి మారి విజయవాడ నుండి రెండు సార్లు ఎంపీగా గెలిచి ఆపై రాజకీయాలకు దూరంగా అంటూ వచ్చారు. 2009 లో చిరంజీవి ప్రజారాజ్యం లో చేరారు కానీ అదే ఏడాది చివరిలో మరణించారు.

బహుశా విజయవాడ నుండి ఎన్నికైన అతిగొప్ప ఎంపీ డా.కానూరి లక్ష్మణ రావు అలియాస్ ఐఒ రావు. నాగార్జున సాగర్ సృష్టికర్త. ప్రముఖ ఇంజనీర్ కమ్ పొలిటీషియన్. 1962,1967,1972 ఎన్నికల్లో వరుసగా బెజవాడ నుండి ఎంపీ గా గెలిచిన వ్యక్తి. నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ ల ప్రభుత్వాల్లో పదేళ్ళ పాటు కేంద్ర నీటిపారుదల శాఖ , విద్యుత్ శాఖ ల మంత్రిగా పనిచేశారు. నాగార్జున సాగర్ సహా అనేక నీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. పరక్కా,హీరాకుడ్, కోసి, చంబల్, శ్రీశైలం, మాలంపూయ,దిగువ భవానీ, తుంగ భద్ర ప్రాజెక్టులు వచ్చాయంటే అది ఐఒ రావు కృషి మాత్రమే. ఆయన సేవలకు గుర్తుగా పులిచింతల ప్రాజెక్టు కు ఆయన పేరే పెట్టింది ప్రభుత్వం. అయితే 1980 నుండి రాజకీయాలకు దూరంగా ఉన్న ఐఒ రావు ఆరేళ్ల తర్వాత 1986లో మరణించారు. మూడుసార్లు రాష్ట్రపతి పురస్కారం తో పాటు పద్మ భూషణ్ బిరుదు నూ పొందిన మహనీయుడు అయన.

గద్దె రామ్మోహన్ ఒక్కరే మినహాయింపు

అయితే విజయవాడ ఎంపీ గా పోటీ చేసి ఆ తరువాత కూడా రాజకీయాల్లో కొనసాగుతున్న వ్యక్తి గా గద్దె రామ్మోహన్ రావు ను చెప్పుకోవచ్చు. 1994 లో గన్నవరం ఎమ్మెల్యే గా గెలిచిన గద్దె 1999లో విజయవాడ ఎంపీ గా లోక్ సభ కు వెళ్లారు. ఆతరువాత 2014,2019 ,2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గా గెలిచారు. బెజవాడ ఎంపీ గా పనిచేసి కూడా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్న వ్యక్తి ప్రస్తుతానికి ఒక్క గద్దె రామ్మోహన్ మాత్రమే కావడం విశేషం

## ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షం

### పలుచోట్ల ఇళ్లలోకి చేరుతున్న నీరు
### ప్రధాన రహదారులపై వరదలు
### తిరువూరును ముంచెత్తిన భారీ వర్షం
### బైకుతో సహా కొట్టుకుపోయిన వ్యక్తి



అమరావతి,ఆగస్ట్31(ఆర్ఎన్ఎ):ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు వచ్చి చేరుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా. ఏ. కొండూరు మండలం లోని తండాలో ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ.మండలం మండలంలోని పలు చోట్ల ప్రధాన రహదారులపై వరద నీరు ప్రవహిస్తోంది. తిరువూరు రూరల్ మండలం లక్ష్మీపురం - విసన్నపేట ప్రధాన రహదారి అలుగుపై వరద నీరు ప్రవహిస్తోంది. తిరువూరు మండలం చౌటపల్లి - జి.కొత్తూరు విప్లవ వాగుకు వరద నీరు పోటెత్తింది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈదురుగాలులతో వర్షం కురవడంతో రహదారిపై భారీ వృక్షం కూలిపోయింది. దీంతో వాహన రాకపోకలకు తీవ్రతరాయం ఏర్పడింది. తిరువూరు నియోజకవర్గంలో గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. లాగే ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. అయితే బైక్‌తో వాగు దాటేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి.. బైక్‌తో సహాకొట్టుకుపోయాడు. చివరకు చెట్టును పట్టుకుని వరద నీటిలో సదరు వ్యక్తి చిక్కుకున్నాడు. వెంటనే గ్రామస్థులు ఆ వ్యక్తిని సురక్షితంగా వడ్డుకు చేర్చారు. అయితే వరద ప్రవాహానికి బైక్ కొట్టుకుపోయింది. అల్పపీడనం ప్రభావంతో కృష్ణాజిల్లా అంతటా భారీ వర్షాలు పడుతున్నాయి. డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయి. వర్షాలకు రహదారులు జలమయమయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ డీకే బాలాజీ అప్రమత్తం చేశారు. వర్షాల వల్ల ప్రజలెవ్వరూ ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు. అలాగే టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులకు కలెక్టర్ బాలాజీ పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరినీ అప్రమత్తం చేశామన్నారు. లోతట్టు ప్రాంతాలు, సముద్ర తీర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. లంక గ్రామాల ప్రజల కోసం నెల రోజుల సరిపడా నిత్యావసర వస్తువులను సిద్ధం చేశామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ బాలాజీ వెల్లడించారు.

# రాజకీయాల్లో జంపింగ్‌లు సర్వసాధారణం

### అధికారం ఉన్నచోటుకే నేతల పరుగు
### వైకాపాది కూడా అదే పరిస్థితి

అమరావతి,ఆగస్ట్31(ఆర్ఎన్ఎ): రాజకీయం పాదరసం లాంటి. గతంలో పార్టీల్లో రాజకీయ విలువలు ఉండేవి. ఇప్పుడంతా అధికారం చుట్టూ రాజకీయ నడుస్తోంది. అధికార పార్టీలోకి వెళ్లడం ఫ్యాషన్‌గా మారింది. కాబట్టి పార్టీలు మారడాన్ని పెద్దగా తప్పు పట్టాల్సిన పనిలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి చేరికలను ఇలాగే చూడాలి. తెలంగాణలో కొందరు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు చేరుతారని ప్రచారం సాగుతోంది. అలాగే ఎపిలో వైసిపి నుంచి అధికార టిడిపిలోకి వలసలు మొదలయ్యాయి. వీటి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు జంపింగ్‌ల సీజన్ నడుస్తోంది. నిన్నామొన్నటి వరకూ తిరుగులేని పార్టీగా ఉన్న వైఎస్‌ఆర్‌సీపీ నుంచి రోజుకు ఇద్దరు ముఖ్యనేతలు చొప్పున రాజీనామాలు చేస్తున్నారు. గురువారం ఇద్దరు ఎంపీలు రాజీనామా చేయగా.. శుక్రవారం ఇద్దరు ఎమ్మెల్సీలు ఆ పని చేశారు. తర్వాత ఎవరు అన్నదానిపై అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ అధ్యక్షుడు జగన్ కోర్టు అనుమతి తీసుకుని విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. లండన్ లో ఉంటున్న కుమార్తె పుట్టిన రోజు వేడుకల కోసం వెళ్తానని ఆయన కోర్టుకు పెట్టుకున్న దరఖాస్తుకు ఆమోదం లభించింది. సెప్టెంబర్ రెండో తేదీన వైఎస్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలో నివాళులు అర్పించి లండన్ కు బయలుదేరుతారు. మళ్లీ నెలాఖరులో వస్తారు. ఇప్పుడు వలసలు పెరుగుతున్న సమయంలో జగన్ అందుబాటులో లేకపోతే పరిస్థితి ఎలా ఉంటుందన్న సందేహం ఆ పార్టీ క్యాడర్ లో వినిపిస్తోంది. ఏపీకి రాజ్యసభలో మొత్తం పదకొండు మంది సభ్యులు ఉన్నారు. ఆ పదకొండు మంది వైసీపీకి చెందినవారే. టీడీపీకి ఒక్కరు కూడా లేరు. అయితే ఆ పదకొండు మందిలో గురువారం ఇద్దరు రాజీనామా చేశారు. వారి స్థానాలు ఖాళీ అయినట్లుగా గెజిట్ కూడా విడుదల అయింది. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఆ రెండు స్థానాలు కూటమి ఖాతాలో పడిపోతాయి. ఇంకా వైసీపీకి మిగిలిన తొమ్మిది మంది ఎంపీల్లో ఎంత మంది ఉంటారో ఎంత మంది ఉండరో అర్థం కాని పరిస్థితి . ఏపీ శాసనమండలిలో వైసీపీకే మెజార్టీ ఉంది. మొత్తం 58 మంది సభ్యుల్లో 36 మంది ఆ పార్టీకి చెందిన వారు అధికారికంగా ఉన్నారు. కానీ రాజీనామాలు.. అనర్హతలతో ఇప్పటికే ఆ సంఖ్య 28కి తగ్గిపోయింది. రెండు రోజుల్లో ముగ్గురు రాజీనామా చేశారు. అలాగే పలువురు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేయలేదు కానీ.. టీడీపీ హైకమాండ్ తో టచ్ లో ఉన్నారు. గతంలో వైసీపీ ఆదేశాలు పట్టించుకోకుండా సభకు హాజరు కావడం.. వైసీపీ సమావేశాలకు వెళ్లక పోవడం వంటి వాటి ద్వారా తాము ఎవరి వైపో చెప్పారు. అసెంబ్లీలో వైసీపీ ఆధిక్యతను తగ్గించడానికి టీడీపీ ఖచ్చితంగా ప్రయత్నిస్తుంది. జగన్ దేశంలో లేని సమయంలో ఇది మరంత ఉధృతంగా సాగుతుందిని భావిస్తున్నారు. దీనికి విరుగుడుగా వైసీపీ వద్ద ఏదైనా వ్యూహం ఏదైనా ఉందా అని ఆ పార్టీ నేతలు మథనపడుతున్నారు. రాజకీయాల్లో విశ్వాసపాత్రులు అనే వారు ఎవరూ ఉండరు. అవకాశాలను బట్టే ఎవరి వ్యవహారశైలి అయినా ఉంటుంది. గతంలో ఇలాంటి ప్రమాదం ఉంటుందని అంచనా వేసి జగన్ .. ఓ ప్లీనరీలో.. తనను శాశ్వత అధ్యక్షునిగా ప్రకటించుకున్నారు. కానీ అది చెల్లదని ఈసీ ప్రకటించింది. బహుశా ఇప్పుడు అలాంటి పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని అప్పుడే ఊహించారేమోనన్న సందేహం రాజకీయవర్గాలకు వస్తోంది. కారణం ఏదైనా రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డి చాలా కఠినమైన పరిస్థితుల్ని ఎదుర్కోబోతున్నారు. పాత కేసుల విచారణ.. ముంచుకొచ్చే కొత్త కేసులు.. రాజకీయపరమైన సవాళ్లతో ఆయన ఉక్కిరిబిక్కిరి కాబోతున్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి నారాయణ

నెల్లూరు,ఇచ్చిన మాటకు కట్టుబడి... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వ్యూ హాత్మకంగా ముందుకెళ్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు 11 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయ ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ రోజు తెల్లవారుజాము 6 గంటల నుంచే అధికారులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులైన వారందరికి పెన్షన్ నగదును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధంగా చెప్పిన సమయానికి పెన్షన్ పంపిణీ చేయడం మూడో నెల అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతినెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేయాలని ఉన్నప్పటికీ... ఈ నెలలో మాత్రం ఒకటో తేదీ ఆదివారం రావడంతో అధికారుల ను ఇబ్బంది పెట్టకూడదని ఉద్దేశం తోనే ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలి పారు. అయితే ఈ క్రమంలో రెండవ తేదీ పెన్షన్ ఇవ్వాలని సూచించిన... ఇచ్చిన మాట ప్రకారం ఒకటే తేది పింఛన్ పంపిణీ చేయాలని, ఒకటో తేదీ ఆదివారం వచ్చిన నేపథ్యంలో సీఎం నిర్ణయంతో ఓ రోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్ నగదును ఇంటింటి కెళ్ళి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

# తాడిపత్రిలో జేసీ మార్క్ రాజకీయం

అనంతపురం, ఆగస్టు 31,: ఆ నియోజకవర్గంలో నేతలు ఏమి మాట్లాడినా ఏపీ మొత్తం అటెన్షన్ లోకి వస్తుంది. అధికారం ఎవరిది ఉన్న వారికి సంబంధం ఉండదు. వారి స్టైల్లో నేతల మాటలు దూకుడు కొనసాగుతూనే ఉంటాయి. ఒకరికి మించి ఒకరు ఎవరు తగ్గే పరిస్థితి కనిపించదు. ఆ నియోజకవర్గమే తాడిపత్రి. ప్రస్తుతం ఇసుక మాఫియాని అడ్డుకోవాలని అధికార పార్టీ ఎమ్మెల్యేనే సీన్లోకి దిగడంతో ఒక్కసారిగా స్టేట్ మొత్తం తాడిపత్రి వైపు చూసింది.జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ అస్మిత్ రెడ్డి అంటేనే గుర్తుకువచ్చేది తాడిపత్రి నియోజకవర్గం. ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. దశాబ్దాలుగా తాడిపత్రి రాజకీయాన్ని సాసిచ్చింది జేసీ ఫ్యామిలీ. జేసీ దివాకర్ రెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి (జేసీ బ్రదర్స్) ఈ రెండు పేర్లు తెలియని వారు ఉండరు. అలా వారు తాడిపత్రిని కంచుకోటలాగా మార్చుకున్నారు. 2019 వరకు తిరుగులేదన్నట్లుగా నియోజకవర్గ రాజకీయాలను కనుసైగతో పాలించిన జేసీ ప్యామిలీకి 2019 లో వైఎస్ జగన్ మేనియాలో ఎదురు దెబ్బ తగిలింది. జగన్మోహన్ రెడ్డి వేవ్ లో తాడిపత్రి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలుపొందారు. అక్కడి నుంచి మొదలైన నేతల వార్ నేటికీ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా తాడిపత్రి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, అక్రమ కేసుల వ్యవహారమే వివాదాలకు కేంద్ర బిందువు అవుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో పెన్నానది నుంచి ఇసుక అక్రమ తరలింపునకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి ఆందోళన చేశారు. పెద్దపప్పూరు మండలం లో పెన్నానది నుంచి ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న జేసీ ప్రభాకరరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని పలు స్టేషన్ల చుట్టూ రోజంతా తిప్పారు. ఇలా ఇసుక అక్రమ రవాణా, కేసుల వ్యవహారమే తాడిపత్రి నియోజకవర్గంలో అప్పట్లో రాజకీయ దుమారం రేపింది. అప్పటి ప్రభుత్వంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కనుసుందరిలోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని జేసీ ప్రభాకర్ రెడ్డి బహిరంగంగానే ఆరోపించారు. వాటిని సాక్షాలతో సహా నిరూపిస్తా అంటే కూడా సవాల్ చేశారు. అనుకున్న స్థాయికి మించి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఏకంగా ఇసుక రీచ్‌ల వద్ద జేసీ ప్రభాకర్ రెడ్డి కూర్చున్నారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వంలో జేసీ ప్రభాకర్ రెడ్డిపై కేసులు కూడా నమోదు చేశారు. గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ రవాణా ను కచ్చితంగా అడ్డుకొని తీరుతానని జేసీ ప్రభాకర్ రెడ్డి సవాల్ చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేస్తానని చెప్పడం తెలిసిందే. అనుకున్నట్లే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ.. తాడిపత్రి నియోజకవర్గంలో ఇసుక మాఫియా కొనసాగుతూనే ఉంది. కొందరు కూడా ఇసుకను ఆక్రమంగా రవాణా చేస్తున్నారు. దయచేసి మానుకోండి అని ఒక వీడియోలో సూచించారు. గత ప్రభుత్వంలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై ప్రత్యక్షంగా పోరాడిన వాడిని నేను. గ్రీన్ ట్రిబ్యునల్ కు హైకోర్టు వరకు వెళ్లి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నానని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా ఇది ఇలాగే కొనసాగితే ఎవరిని ఉపేక్షించేది లేదని బహిరంగంగానే చేసి ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.తాడిపత్రి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు గెలుపొందిన నాటి నుంచి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాపై పలు సందర్భాల్లో స్పందిస్తూ వస్తున్నారు. నియోజకవర్గంలోని ఇసుక డంపులు ఇసుక రీచులను కూడా ఎమ్మెల్యే జేసీ ఆస్పత్ రెడ్డి పరిశీలించారు ప్రభుత్వ అధికారులతో స్వయంగా ఎమ్మెల్యేని మాట్లాడి అక్రమంగా ఇసుకను తరలించే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# జోరు వాన లో కూడా ఆగని ఎన్.టి.ఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమం..





దొర్నిపాడు, ఆగష్టు:31, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామం తో పాటు ఆయా గ్రామాల్లో శనివారము ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా వర్షం కురుస్తుంది .అయాన్నప్పటికిని జోరు వాన ను సైతం లెక్క చేయకుండా మండల ఇంచార్జి ఎంపీడీఓ.శ్రీనివాసులు,అధ్వర్యంలో పంచాయతి కార్యదర్శి,లు సచివాలయం సిబ్బంది, గొడుగులు చేత బట్టి పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్ళి ఎన్ టీ ఆర్. భరోసా పెన్షన్ పథకం కింద వృద్దులకు,వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ నగదును అందజేసినట్లు ఎంపీడీఓ. శ్రీ నివాసులు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1 వ తేదీ ఆదివారం సెలువు దినం కావడం తో ఒక రోజు ముందే అంటే ఆగష్టు 31 వ తేదీ శనివారం రోజు పెన్షన్ నగదు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శనివారం ఒక్క రోజు లోనే 91 శాతం పైగా పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ.తెలిపారు..మొత్తం 3,712 పెన్షన్ లకు గాను 3,375 పెన్షన్ లను పంపిణీ చేయగా మిగిలిన పించన్ దారు లందరికీ కూడా సోమవారం పెన్షన్ నగదును అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ని సర్పంచ్,లు పంచాయతి కార్యదర్శి,లు నాగర్జున, వెంకటేశ్వర్లు,సచివాలయం సిబ్బంది,లు పింఛన్ల దారులు పాల్గొన్నారు.

## తిరుపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం





శ్రీ ప్రస్థానం-గడివేముల :- సెప్టెంబర్ 1 :-ప్రతి నెల ఒకటో తారీకు న ఇచ్చే పెన్షన్, సెప్టెంబర్ నెల ఒకటో తారీకున సెలవుదినం కావడం తో ఒకరోజు ముందుగానే ఈ రోజు ఆగస్టు 31 తారీకుననే పెన్షన్ పంపిణి చేయాలనీ ఎన్డ్ఏప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్బంగా తిరుపాడు గ్రామంలో పంచాయతీ సెక్రటరీ తులసి గారి ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలొ టీడీపీ నాయకులు బివిఎన్ రాజు, ఐటీడీపి నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్, వి ఆర్ ఓ శ్రీనివాసులు గారు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది. .

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లను అందజేసిన సెర్ప్ సీఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఆగస్టు 31:- లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లను సెర్ప్ సీఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందచేశారు. శనివారం ఓర్వకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద షేక్ సోకరాబి కి వృద్ధాప్య పెన్షన్, జలగరి రవణమ్మ కి వికలాంగ పెన్షన్, జల్ల మాధవి కి వితంతువు పెన్షన్, చెట్ల రాజు కి డప్పు కళాకారుల పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి సెర్ప్ సీఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత అందజేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ వర్షాభావం వల్ల పెన్షన్ తీసుకోవడానికి రాలేని వారి కోసం 2, 3 రోజుల పాటు పెన్షన్ పంపిణీ చేయమని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వర్షం పడుతున్నప్పటికీ కూడా పెన్షన్ పంపిణీ చేసే విషయంలో సిబ్బంది పురోగతి సాధిస్తుందన్నారు. గత నెలలో పెన్షన్ పంపిణీలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలవడం



జరిగిందని, ఈ నెల కూడా అదే స్ఫూర్తితో పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని మధ్యాహ్నం వరకు 90 శాతం పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఉ.6.గంలకే ప్రారంభించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం వరకు జిల్లాలో 90 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, సాయంత్రం నాటికి మిగిలిన లబ్ధిదారులకు కూడా పంపిణీ చేసి వంద శాతం పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎక్కువ వర్షాలు కురవడం వల్ల జిల్లాలో ముఖ్యమంత్రి గారి కార్యక్రమం రద్దు చేసి వెంటనే అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ రోజు ఓర్వకల్లు గ్రామంలో కూడా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో పెన్షన్ అందించి వంద శాతం పూర్తి చేసేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 43 వేల 337 వివిధ రకాల పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.54 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులకు ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని, అయితే ఈ నెల 1వ తేది ఆదివారం రావడం వల్ల దేశంలో ఎక్కడ లేని విధంగా 31వ తేది పూర్తి స్థాయిలో పెన్షన్ అందజేసేందుకు చర్యలు తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేసేందుకు పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, వాతావరణం అనుకూలించక ఓర్వకల్లు గ్రామానికి మార్చడం జరిగిందని అయినప్పటికీ రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి గారి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విషయం పట్ల లబ్ధిదారులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని లబ్ధిదారులు ఇంటి వద్దకే నేరుగా సిబ్బంది పెన్షన్ అందజేయడం జరుగుతుందని ఇప్పటి వరకు 90 శాతం వరకు పెన్షన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు.అనంతరం ఓర్వకల్లు గ్రామంలో ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మి ఐక్య సంఘం నిర్వహిస్తున్న బాల భారతి పాఠశాలను సెర్ప్ సిఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పరిశీలించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాలు, అప్రమత్తంగా ఉందండి.

**డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్వర్షాలు తగ్గేంత వరకు సిబ్బందికి సెలవ్వులు మంజూరు కాబడవ్వు సిబ్బంది గ్రామాల్లో ఉంటూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి**





ఏలూరు : జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సూచించారు. శనివారం ద్వారకా తిరుమల పంచాయతీ కార్యాలయానికి ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీఓ వర్షాల కారణంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అన్న విషయంపై అరా తీశారు. విస్తరణ అధికారి ఏ.వి సుబ్బరాయన్ తో కలిసి డ్రైనేజీలు, త్రాగునీరు బోర్లు, పారిశుధ్యం నిర్వహణ పరిశీలించారు. సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ కృష్ణతేజ, కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, లోతెట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఇతర డిపార్ట్మెంట్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూమ్ కి ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కూడా కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, వయోవృద్ధులు, పిల్లలు తోడులేకుండా బైటకు రావద్దని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలతో జిల్లా యంత్రంగం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. వర్షాలు తగ్గేంత వరకు సిబ్బందికి సెలవుకు మంజూరు చేయబడవని డీపీఓ విశ్వనాథ్ తెలిపారు. అనంతరం త్రాగునీరు పరీక్ష కిట్టు ద్వారా నీటి పరీక్షలు ఎలా చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## 97% పింఛన్లు పంపిణీ. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి.

**ఇంటి వద్దకే వెళ్లి ముసలవ్వలకు పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 97% పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారమే మాట తప్పకుండా ఈనెల 31 వ తారీఖునే మండలంలోని అన్ని గ్రామాలలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో 6313 పెన్షన్లకు గాను 6011 పెన్షన్లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ పెన్షన్ల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ యు నాగరాజు డిప్యూటి డైరెక్టర్ ఉద్యాన శాఖ వారు మండలంలోని ముత్తలూరు, నరసాపురం, రుద్రవరం గ్రామ సచివాలయాలలో పెన్షన్ లబ్ధిదారులకు, ముసలవ్వలకు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ వెంకటరాముడు, రుద్రవరం పంచాయతీ ఈవో సుబ్బారావు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మండల ఉపాధ్యక్షులు కాలు నాయక్

శ్రీ ప్రస్థానం-గడివేముల:- సెప్టెంబర్ 1:- జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మండలం పరిధిలోని అన్ని గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం మండల ఉపాధ్యక్షులు కాలు నాయక్ గ్రామ ప్రజల ను కోరారు.వర్షాల పట్ల గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ ,మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు



నివానం ఉండవద్దని సూచించారు. అటువంటి ఇబ్బంది ఉన్న వారు మాకు తెలియజేస్తే వసతి, సహకారం అందిస్తామన్నారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల కు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా వెళ్లరాదని ఆయన గ్రామ ప్రజల ను కోరారు

## అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

కోవెల కుంట్ల,ఆగస్టు:31, శ్రీ ప్రస్థానం న్యూస్:- నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం లోనీ కలుగొట్ల గ్రామానికి చెందిన రామనాయుడు (40 ) అనే



యువ కౌలు రైతు అప్పుల బాధ తాళలేక గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రామానాయుడు గత రెండు సంవత్స రాలుగా 10 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని 5 ఎకరాల్లో మిరవ పంట,5 ఎకరాల్లో వరి పంటలను సాగు చేస్తున్నాడు.ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక సుమారు రూ.18 లక్షలు అప్పులు చేశాడు. దీంతో అప్పులు చెల్లించలేనని తీవ్ర మనస్తాపం చెందిన అతను గురు వారం పురుగు మందు త్రాగాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న కుటుంబసభ్యులు ప్రధమ చికిత్స అనంతరం కోవెల కుంట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక 30 వ తేదీ శుక్ర వారం మృతి చెందారు. మృతుడికి భార్య తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతిని బార్య లక్ష్మి దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రేవ నూరు సబ్ ఇన్స్పెక్టర్ .బి. బాలుడు తెలిపారు.

## చేపల చెరువును తలపించేలా సి.సి.రోడ్ల పై వర్షపు నీరు.





దొర్నిపాడు, ఆగస్టు:31, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండలం లోని క్రిష్టి పాడు గ్రామంలోని ఎస్. సి. ఓ.సి. మైనార్టీ కాలనీల్లో గల సీ.సీ.రోడ్ల పై నిలిచిన వర్షపు నీరు చేపల చెరువు ను తలపిస్తోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్ల పై నీరు నిల్వ ఉండటంతో పాచి పట్టి దుర్వాసన వెదజల్లుతుంది.. సి. సి. రోడ్లు నిర్మించినప్పటికిని ఇరువైపు ల డ్రైనేజ్ కాలువలు లేకపోవడం వల్ల ఓ మోస్తారు నుండి తేలిక పాటి వర్షం కురిసినా రోడ్ల మీద వర్షం నీరు నిల్వ ఉండడం తో మోటర్ బైక్ పై వెళ్ళాలన్న,వృద్దులు,చిన్న పిల్లలు సైతం రాత్రి పూట పాదచారలతో బయటకు పాములు, తేళ్లు, వంటి విష సర్పాలు ఎక్కడ కాటు వెస్తాయోనని భయాందోళనకు గురవుతున్నారు.అంతేకాకుండా రోడ్ల పై నిల్వ ఉన్న నీరు మొత్తం మురికి పట్టడంతో దోమలు వాలి విష జ్వరాలు ప్రబలే అవకాశం లేక పోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సత్వరమే డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సంజామల



సంజామల/ శ్రీ ప్రస్థానం ; సంజామల మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సచివాలయ ఉద్యోగులు ఉదయం 6 గంటలకు నుంచి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్నారు. ఎగ్గొనిలో ఏ హెచ్ ఏ మహబూబ్ ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. కాగా ఎంపీడీవో విజయ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు

## అక్రమమద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**- సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి.**



కోవెలకుంట్ల,ఆగస్టు:31, శ్రీ ప్రస్థానం న్యూస్:- కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామంలో అక్రమమద్యం అమ్ముతున్న వ్యక్తిని శనివారం అరెస్ట్ చేసి 25 క్వార్టర్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు కోవెలకుంట్ల సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు.వారు తెలిపిన వివరాలమేరకు భీమునిపాడు గ్రామానికి చెందిన దూదేకుల బాబు అనే వ్యక్తి వాళ్ళ ఇంటి పక్కన చెట్ల దగ్గర లోకల్ మద్యం బాటిల్స్ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అమ్ముతూ ఉండగా ఎస్ ఐ వారి బృందంతో చాక క్యముగా పట్టుకొని అతని వద్ద నుండి 25 క్వార్టర్ బాటిల్ స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757